www.prajasakti.com
ప్రజాశక్తి
శుక్రవారం 24 అక్టోబర్ 2025

జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులు

ప్రజాశక్తి-గాలివీడు

జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలకు గౌతమ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల యాజమాన్యం సైజు థామస్, షింటో ఇమ్మానెయుల్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురువారం రాయచోటిలో జరిగిన నియోజకవర్గ స్థాయి బాలీబాల్ పోటీలలో అండర్-17 ఎస్‌జిఎఫ్ఐ పోటీలలో తరుణ్ కుమార్‌రెడ్డి, అరవింద్ ప్రతిభ కనబరచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక కావడం చాలా గర్వ కారణమని పేర్కొన్నారు. వీరు శుక్రవారం కడపలో జరగబోయే జిల్లా స్థాయి పోటీలలో పాల్గొననున్నారని పేర్కొన్నారు. ఈ విద్యార్థులను వ్యాయామ మండల కోఆర్డినేటర్ గంగరాజు, పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు పవన్ కుమార్ నాయక్, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

వాలీబాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులు

నష్టం మిగిల్చిన వర్షం

- 6,697 ఎకరాల్లో పంట నష్టం
- 4,990 ఎకరాల్లో నేలకొరిగిన వరి పంట
- కడప జిల్లాలో 6,572 ఎకరాలు

ఉభయ జిల్లాలో అల్పపీడన ప్రభావం

అపార నష్టాల్ని మిగిల్చింది. కడప, అన్నమయ్య జిల్లాల పరిధిలో 6,697 ఎకరాల్లో తీవ్రనష్టం వాటిల్లింది. కోతదశలో ఉన్న వరి, వేరుశనగ, మినుములు, కంది, జొన్న, పత్తి పంటలపై అధిక ప్రభావం కనిపించింది. కడప జిల్లాలోని 16 మండలాల్లోని ఆరు రకాల పంటలు వర్షార్పణం కావడం ఆందోళన కలిగిస్తోంది. కడప, అన్నమయ్య జిల్లాల పరిధిలో దెబ్బతిన్న పంటలకు వాటిల్లిన నష్టాన్ని ఆయా జిల్లాల వ్యవసాయ శాఖలు 33 శాతం పైగా నష్టపోయిన పంటలను ప్రైమరీ ఎన్యూమరేషన్ చేశాయి. అల్పపీడన ప్రభావం బారిన పడిన పంటలను పూర్తి స్థాయిలో పరిగణలోకి తీసుకుని లెక్కిస్తే నష్టాల తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

రాజంపేట : వర్షానికి నేలవాలిన వరి పంట

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

కడప, అన్నమయ్య జిల్లాల్లో 6,697 ఎకరాల్లో పంటనష్టం వాటిల్లింది. నాలుగు రోజుల కిందట బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ధాటికి కడప జిల్లాలో 6,572 ఎకరాలు, అన్నమయ్య జిల్లాలో 125 ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి. వెరసి 6,697 ఎకరాలు వరి, వేరుశనగ, మినుములు, జొన్న, కంది, పత్తి పంటలపై ప్రభావం కనిపించింది. ఉభయ జిల్లాల వ్యవసాయ శాఖలు ఎన్యూమరేషన్ చేశాయి. కడప జిల్లాలోని 16 మండలాల పరిధిలోని 71 గ్రామాల పరిధిలో పంటలు దెబ్బతిన్నాయి. కడప జిల్లాలో అత్యధికంగా 6,572 ఎకరాల్లో వరి, 4,865 ఎకరాల్లో వేరుశనగ, 563 ఎకరాల్లో మినుములు, 98 ఎకరాల్లో జొన్న, 200 ఎకరాల్లో పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. కడప, అన్నమయ్య జిల్లాలో 4,990 ఎకరాల్లో వరి పంట దెబ్బతింది. అన్నమయ్య జిల్లా చిట్వేలి, నందలూరు, రాజంపేట మండలాల పరిధిలోని గ్రామాలకు చెందిన 117 మందికి చెందిన 125 ఎకరాల్లో వరి పంటకు రూ.72.5 లక్షల మేర నష్టం వాటిల్లింది. నందలూరు మండల పరిధిలోని పాటూరు, నల్లదిమ్మాయపల్లి, పొత్తపి గ్రామాలకు చెందిన 43 మంది రైతులకు చెందిన 18 ఎకరాలు, రాజంపేట మండలానికి చెందిన అప్పరాజుపేట, తాళ్లపాక గ్రామాలకు చెందిన 13 మందికి చెందిన 16 ఎకరాలు, పెనగలూరు మండల పరిధిలోని నారాయణ నెల్లూరు, కోమంత రాజపురం గ్రామానికి చెందిన 61 మంది రైతులకు చెందిన 16 ఎకరాలు వెరసి 125 ఎకరాల్లో 117 మంది రైతులకు చెందిన వరి పంటకు తీవ్ర నష్టం వాటిల్లింది.

రెండు ఎకరాల్లో సాగు చేసి నష్టపోయాం

ఖరీఫ్ సీజన్‌లో రెండు ఎకరాల్లో మొక్కజొన్న పంటను సాగు చేపట్టాను. ప్రస్తుతం పంట నూర్పిడి పనులు చేశాం. విత్తనాలు ఆరబెట్టేందుకు నాలుగు రోజులుగా తీవ్ర అవస్థలు పడుతున్నాం. పంట పొలాల వద్ద ఆరబెట్టే అవకాశం లేకపోవడంతో కడప- కర్నూలు హైవే రోడ్డుపై దాన్యాన్ని కుప్పలుగా పోసి ప్లాస్టిక్ పట్టలు కప్పి ఉంచాం. వర్షం ఇలానే రెండు రోజులు పడితే విత్తనాలు దెబ్బతిని రూ. 50 వేల వరకు నష్టం వచ్చే పరిస్థితి ఏర్పడింది.

- సుబ్బమ్మ, మొక్కజొన్న రైతు లింగాలదిన్నె, చాపాడు మండలం.

ప్రభుత్వం ఆదుకోవాలి

మూడు ఎకరాల్లో చిట్టి ముత్యాల వరి పంట నీటిపాలై నాశనమైంది. గొల్లపల్లెకు వెళ్లే మార్గంలో రైల్వే తూము ద్వారా ఇసుకపల్లి నుంచి ప్రధాన కాలువ నీరు వరి చేనులో ప్రవహించడంతో మునిగిపోయింది. పంటంతా నేలకొరిగిపోయింది. తీవ్రంగా నష్టపోయాం. ప్రభుత్వం ఆదుకోవాలి.

- ఖాసిం సాహెబ్, వరి రైతు, పాటూరు, నందలూరు మండలం.

చాపాడు :మొక్కజొన్న విత్తనాలపై కప్పిన పట్టల వద్ద నీటిని తొలగిస్తున్న మహిళ

రైతులకు మెరుగైన సేవలు

ప్రజాశక్తి - చింతకొమ్మదిన్నె

రైతులకు మరిన్ని మెరుగైన సేవలు అందించాలని, అందు కోసం విస్తరణ సేవలు విస్తృతం చేయాలని ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ విస్తరణ సంచాలకులు డాక్టర్ జి.శివనారాయణ పేర్కొన్నారు. గురువారం ఆయన కృషి విజ్ఞాన కేంద్రాన్ని సందర్శించారు. అనంతరం కెవికె సాంకేతిక కార్యక్రమాలపై సమీక్షించి వాటి పురోగతిపై చర్చించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మారుతున్న రైతు అవసరాలకు అనుగుణంగా కేవలం వ్యవసాయ పంటలే కాక ఉద్యాన, పాడి, కోళ్ళు, గొర్రెలు, మేకల పెంపకంపై దృష్టి సారించేలా అవగాహన కల్పించాలన్నారు. కృషి విజ్ఞాన కేంద్రం లబ్ధిదారులతో అయన మాట్లాడి కొన్ని సలహాలు సూచనలు అందజేశారు. కార్యక్రమంలో కె.అంకయ్య కుమార్, ఎఆర్ఎస్ ప్రధాన శాస్త్రవేత్త, అధిపతి ప్రభాకర్ రెడ్డి, ఏరువాక కేంద్రం సమన్వయకర్త డాక్టర్ ఎన్.క్రిష్ణ ప్రియ, కెవికె శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

మదనపల్లె జిల్లా సాధనకు ఉద్యమం

- కన్వీనర్ పిటిఎం శివప్రసాద్

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

మదనపల్లె జిల్లా సాధన కోసం ఉద్యమాన్ని ఉధృతం చేద్దామని, ఆ సంస్థ ప్రతినిధులు ప్రజల్ని కోరారు. గురువారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జిల్లా సాధన సమితి ముఖ్య ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. జిల్లా సాధన సమితి కో-కన్వీనర్ తోపు కృష్ణప్ప అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కన్వీనర్ పిటిఎం శివప్రసాద్, కో-కన్వీనర్ శ్రీచందు, సిపిఐ నాయకుడు మురళి, ఎఐటియుసి నాయకుడు ముబారక్, బాస్ నాయకుడు నీరుగట్టి రమణ మాట్లాడుతూ తాము అధికారంలోకి వచ్చిన మొదటి ఆరు నెలల్లోనే మదనపల్లె జిల్లా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ లు, అధికారం చేపట్టి పదహారు నెలలు దాటినా మదనపల్లె జిల్లాను ప్రకటించక పోవడం వారికి ఎంతమాత్రం తగదని, చంద్రబాబు, లోకేష్ వెంటనే మదనపల్లె జిల్లాపై స్పష్టమైన ప్రకటన చేసి, మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. మదనపల్లె జిల్లా ప్రకటన వెలువడే వరకూ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయాలని సమావేశంలో తీర్మానం చేశారు. ఈనెల 28న స్థానిక బెంగళూరు రోడ్డులోని రవీంద్రనాథ్ ఠాగూర్ కాటేజీ వద్ద నిర్వహిస్తున్న పెద్దమనుషుల సమావేశానికి, అన్ని రాజకీయ పక్షాల నేతలు, పుర ప్రముఖుల తోపాటు ప్రజా సంఘాలు, కుల సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, విద్యార్థి, ఉద్యోగ, జర్నలిస్ట్, కార్మిక, రైతు సంఘాల ప్రతినిధులు, సీనియర్ సిటిజన్స్, కవులు, కళాకారులు, రచయితలు, మేధావులు స్వచ్ఛందగా హాజరై విజయవంతం చేయాలని సమావేశం పిలుపునిచ్చారు. సకలజనుల భాగస్వామ్యంతో జరిగే ఈ "పెద్దమనుషుల సమావేశం"లో భవిష్యత్ ఉద్యమ కార్యాచరణను ప్రకటిస్తామని తెలిపారు. సమావేశంలో బాస్, విసికె పార్టీ నాయకులు సొన్నికంటి రెడ్డెప్ప, జి.వి.రమణ, బురుజు రెడ్డిప్రసాద్, బహుజన సేన నాయకులు మనోహర్ రెడ్డి, భాను, సిపిఐ మండల కార్యదర్శిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న పిటిఎం శివప్రసాద్

సోమశిల ముంపు గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి- ఒంటిమిట్ట

భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మండలంలోని సోమశిల ముంపు గ్రామాలైన పెన్న పేరూరు, వెంకటాయపల్లి, ఇబ్రహీంపేట, గంగ పేరూరు, నరసన్న గారి పల్లి, పెన్నా నది పరిసర ప్రాంతాలైన గొల్లపల్లి, దర్జీపల్లి గ్రామాలకు చెందిన వారు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ ప్రణయ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వాగులు, వంకలు, లోతట్టు ప్రాంతాల జిల్లాలో భారీ ప్రవాహాలు వచ్చే ప్రమాదముందని, ప్రజలు నదులు, వాగులు, వంకలు దాటే ప్రయత్నం చేయవద్దని, సెల్ఫీలు లేదా వేరే అవసరాల కోసం వాటి వద్దకు వెళ్లడం ప్రాణాంతకమని హెచ్చరించారు. పాత ఇళ్లలో నివసిస్తున్న వారు ఆలస్యం చేయకుండా, సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలని సూచించారు. అత్యవసరం అయితే తప్ప, వర్షం ఉధృతంగా ఉన్నప్పుడు ప్రయాణాలు చేయవద్దని, సురక్షితంగా ఇళ్లలోనే ఉండాలని కోరారు. ఏదైనా ఆపద తలెత్తితే లేదా ఎక్కడైనా ప్రమాదం చూసినా, తమ పోలీస్ బృందాలు మీకు అండగా ఉంటాయని, వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ కు లేదా డయల్ 100/112కు కాల్ చేయలన్నారు. ప్రజలు నిబంధనలు పాటిస్తూ, పోలీసు శాఖకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

బదిలీ అయిన ఉపాధ్యాయులను రిలీవ్ చేయండి : బిటియు

ప్రజాశక్తి - కడప అర్బన్

జిల్లాలో బదిలీ అయిన ఉపాధ్యాయులను రిలీవ్ చేయాలని బహుజన టీచర్స్ యూనియన్ (బిటియు) రాష్ట్ర అధ్యక్షులు మేకల శివార్జున కోరారు. గురువారం డిఇఒ షంషుద్దీన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శివార్జున మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉపాధ్యాయులు బదిలీ అయ్యి నాలుగు నెలలు అవుతోందని తెలిపారు. రిలీవర్లు లేని కారణంగా ఉమ్మడి జిల్లాలో దాదాపు 180 మంది ఉపాధ్యాయులు బదిలీ అయిన పాఠశాలకు వెళ్లకుండా పాత పాఠశాలలలోనే ఉన్నారన్నారు. సుదూర ప్రాంతాలలో ఉన్నవారు, భార్య, భర్త ఉద్యోగులైన వారు, అనారోగ్య సమస్య ఉన్నవారు, ఇలా రకరకాలుగా ఇబ్బందులు పడుతున్న ఉపాధ్యాయులు ఉన్నారని పేర్కొన్నారు. ఇది చాలా బాధాకరమని, బదిలీ అయిన ఉపాధ్యాయులందరినీ రిలీవ్ అయ్యేలా చూడాలని కోరారు. అదేవిధంగా క్లస్టర్ ఉపాధ్యాయుల సమస్యలు కూడా పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. స్పందించిన డిఇఒ పది రోజులలోగా విద్యా వాలంటీర్లను నియమించి రిలీవ్ అయిన ఉపాధ్యాయులందరినీ బదిలీ అయిన ప్రాంతానికి పంపిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింత గింజల సుదర్శన్ బాబు, జిల్లా అధ్యక్షులు మేంద్రగుత్తి గంగరాజు పాల్గొన్నారు.

నేడు యువజన సాంస్కృతిక పోటీలు

ప్రజాశక్తి - కడప

2025-2026 జాతీయ యువజన దినోత్సవం పురస్కరించుకొని జిల్లా స్థాయి యువజన సాంస్కృతిక పోటీలను స్థానిక రిమ్స్ రోడ్‌లోని స్పిరిట్ డిగ్రీ కళాశాలలో ఈనెల 24న ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నట్లు స్టెప్ సిఇఒ జోయల్ విజయ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో ఫోక్ డాన్స్ (గ్రూప్) 2, ఫోక్ సాంగ్ (గ్రూప్)3, స్టోరీ రైటింగ్, పెయింటింగ్, పోయెట్రీ, డిక్లమేషన్, సైన్స్ మేళా వంటి వివిధ పోటీలు నిర్వహించి బహుమతుల ప్రదానం చేస్తారన్నారు. ఎంపికైన అభ్యర్థులను రాష్ట్ర, జాతీయస్థాయికి పంపనున్నామని పేర్కొన్నారు.

అభివృద్ధి చూసే చేరికలు : మంత్రి

ప్రజల సమస్యలను తెలుసుకుంటున్న మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

ప్రజాశక్తి- రాయచోటి

కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధిని చూసే వైసిపి నుంచి టిడిపిలోకి చేరుతున్నారని రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి అన్నారు. గురువారం మంత్రి సమక్షంలో మాసాపేట రెడ్డివారిపల్లె ఒకటవ వార్డుకు చెందిన వైసిపి నాయకులు పాలంపల్లి అయ్యావారురెడ్డి ఆధ్వర్యంలో 20 కుటుంబాలు టిడిపిలో చేరాయి. వారిని మంత్రి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో వైసిపి కార్యకర్తలతో పాటు నాయకులు కూడా ఆ పార్టీపై విశ్వాసం కోల్పోతారని చెప్పారు. కార్యక్రమంలో ఎపిఐఐసి డైరెక్టర్ కొండా భాస్కర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ అనుంపల్లి రాంప్రసాద్‌రెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్‌బాషా, టిడిపి పట్టణ అధ్యక్షులు బోనమల ఖాదరవల్లి, రవి, జంగంరెడ్డి, వెంకటరామిరెడ్డి, కృష్ణారెడ్డి, శివారెడ్డి, జిలాని, సుధాకర్ పాల్గొన్నారు.

సర్పంచ్‌ను పరామర్శించిన మంత్రి : పట్టణంలోని టిడిపి నాయకులు, మట్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ నాగార్జున ఆచారి ఇటీవల ఆపరేషన్ చేయించుకొని అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న మంత్రి ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. జాగ్రత్తలు తీసుకోవాలని సర్పంచ్‌కు సూచించారు.

అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి : పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రజల సమస్యలు, అభ్యర్థనలు, వినతులు స్వయంగా విని తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి, సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రిని పలువురు కలిసి తమ సమస్యలను వివరించగా, వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం పలువురు అధికారులు నాయకులు దుశ్శాలవ, పుష్పగుచ్చాలతో మంత్రిని సన్మానించారు.

ఉచిత న్యాయ సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి : జడ్జి

ప్రజాశక్తి - రాయచోటి

ఉచిత న్యాయ సాయాన్ని ఖైదీలు సద్వినియోగం చేసుకోవాలని కడప సీనియర్ సివిల్ జడ్జి ఎస్.బాబా ఫక్రుద్దీన్ పేర్కొన్నారు. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు, ఉమ్మడి కడప జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ యామిని సూచనలతో గురువారం రాయచోటి సబ్ జైలులో లీగల్ ఎయిడ్ క్లినిక్‌ను తనిఖీ చేసి జైలు రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లీగల్ ఎయిడ్ క్లినిక్ ప్రాధాన్యత గురించి ఖైదీలకు తెలియజేశారు. జైలు లోపల ఖైదీల హక్కులు, ఉచిత న్యాయ సహాయం, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టంపై అవగాహన కల్పించారు. అనంతరం ఖైదీలతో మాట్లాడి వారి కేసు వివరాలను, ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. జైలు పరిసరాలను, రిజిస్టర్‌లను పరిశీలించి తగు సూచనలు, సలహాలిచ్చారు. లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100పై ప్రచారం నిర్వహించారు. ఏవైనా సమస్యలుంటే రాయచోటి మండల న్యాయ సేవా సమితిని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థను కానీ సంప్రదించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో రాయచోటి సబ్ జైలు సూపరింటెండెంట్, ప్యానల్ న్యాయవాది, ఖైదీలు పాల్గొన్నారు.

రికార్డులు పరిశీలిస్తున్న జడ్జి బాబాఫక్రుద్దీన్

28న ర్యాలీలను జయప్రదం చేయాలి : 'ఆకేపాటి'

పోస్టర్లను విడుదల చేస్తున్న వైసిపి జిల్లా అధ్యక్షులు ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి

ప్రజాశక్తి - రాయచోటి అర్బన్

మెడికల్ కళాశాలల ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ ఈనెల 28న జిల్లాలో చేపట్టిన ర్యాలీలను జయప్రదం చేయాలని వైసిపి అన్నమయ్య జిల్లా అధ్యక్షులు ఆకేపాటి అమరనాథరెడ్డి పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని వైసిపి జిల్లా కార్యాలయంలో పార్టీ నేతలతో కలిసి ప్రయివేటీకరణను నిరసిస్తూ ముద్రించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజక వర్గ కేంద్రాల్లో ర్యాలీలు నిర్వహించ తలపెట్టినట్టు చెప్పారు. స్వాతంత్ర్యం సిద్ధించినప్పటి నుండి రాష్ట్రంలో ఎన్ని ప్రభుత్వాలు మారినా కేవలం 12 మెడికల్ కళాశాల మాత్రమే ఉన్నాయన్నారు. అందులో మూడు కళాశాలలు వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి మంజూరు చేయించగా, జగన్మోహన్‌రెడ్డి 17 కళాశాలలను మంజూరు చేయించారన్నారు. జగన్ మంజూరు చేయించిన 17 కళాశాలలో 5 కళాశాలలు ప్రారంభంకాగా, రెండో దశలో ప్రారంభం కావాల్సిన ఐదు మెడికల్ కళాశాలలు తమకు వద్దంటూ సిఎం చంద్రబాబు లేఖ రాయడం దుర్మార్గం అన్నారు. నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడు ఒక్క మెడికల్ కళాశాలలను కూడా మంజూరు చేయించిన పాపాన పోలేదన్నారు. చంద్రబాబు తన బినా మీలకు మెడికల్ కళాశాలలను అప్పజెప్పాలి అనుకోవడం దారుణం అన్నారు. ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన గత ప్రభుత్వంలో చేపట్టిన పనులను కొనసాగించాలన్నారు. చంద్రబాబు మాత్రం జగన్మోహన్ రెడ్డికి మంచి పేరు వస్తుందని పేద ప్రజలకు అన్యాయం చేస్తున్నారని పేర్కొన్నారు. మెడికల్ కళాశాలలను ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని వైసిపి చేపట్టిన ప్రజా ఉద్యమం తారాస్థాయికి చేరిందన్నారు. చంద్రబాబు చర్యలకు కేంద్ర ప్రభుత్వమే సిగ్గుపడుతోందన్నారు. మెడికల్ కళాశాలల ప్రయివేటీకరణ చర్యలను నిరసిస్తూ చేపట్టిన ర్యాలీలను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు కొలిమి హారూన్ బాషా, సుగవాసి ఈశ్వర్, శ్యామ్‌కుమార్, బుజ్జిబాబుతో పాటు వీరబల్లి, సుండుపల్లి మండలాలకు చెందిన వైసిపి నాయకులు పాల్గొన్నారు.

ప్రయివేటీకరణను అడ్డుకుంటాం : వైసిపి

మదనపల్లె అర్బన్: వైద్య కళాశాలల ప్రయివేటీకరణను అడ్డుకుని తీరుతామని మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ పేర్కొన్నారు. గురువారం మున్సిపాలిటీలోని 3, 6వ వార్డులు, మండలం కొత్తపల్లి, రామసముద్రంలో వైద్య కళాశాలల ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కోసం రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. పోస్టర్ల ఆవిష్కరణ, సంతకాల సేకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా నిస్సార్ మాట్లాడుతూ పేద విద్యార్థులకు నాణ్యమైన వైద్య విద్య అందాలనే ఉన్నతాశయంతో రూ.8,480 కోట్లతో మెడికల్ కాలేజీల నిర్మాణాన్ని గత వైసిపి ప్రభుత్వంలో ప్రారంభించారని గుర్తుచేశారు. పిపిపి విధానంలో ప్రయివేట్ భాగస్వామ్యానికి ఇవ్వడం దుర్మార్గమైందని, తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. వైద్య కాలేజీలను యథాతథంగా కొనసాగించేంత వరకూ ప్రజా ఉద్యమాన్ని కొనసాగిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు అనీషారెడ్డి, వైసిపి రాష్ట్ర సిడబ్ల్యుసి మెంబర్ షమీమ్ అస్లాం, మునిసిపల్ చైర్ పర్సన్ మనుజా రెడ్డి, జెడ్పిటిసి ఉదయ్ కుమార్, దండు కరుణాకర్‌రెడ్డి, జింకా చలపతి, ప్రసాద్ బాబు, షేక్ ఇర్ఫాన్, వలసపల్లె సర్పంచ్ గువ్వల నాగరాజరెడ్డి, చిప్పిలి మల్లికార్జునరెడ్డి, కొత్తపల్లె మహేష్ బాబు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

మొక్కల పెంపకంతో పర్యావరణ పరిరక్షణ

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

మొక్కల పెంపకంతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని మదనపల్లె జిఎంఆర్ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ తెలిపారు. గురువారం కార్తీక వనమహోత్సవం సందర్భంగా అటవీ శాఖ ఆధ్వర్యంలో పాలిటెక్నిక్ కళాశాలలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థులు, అధ్యాపకులు అటవీ అధికారులతో కలిసి కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో కాలుష్యం పెచ్చు మీరుతోందని పేర్కొన్నారు. చెట్లను నరికేసేవారు ఎక్కువ అవుతున్నారని చెప్పారు. చెట్లను సంరక్షించేవారు తగ్గిపోతున్నారని పేర్కొన్నారు. చెట్లను అక్రమంగా నరికేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. మానవ మనుగడ ప్రశ్నార్థకంగా మారే అవకాశం ఉందని చెప్పారు. అతివృష్టి, అనావృష్టి ఏర్పడి సకాలంలో పంటలు పండక రైతుల పరిస్థితి దయనీయంగా మారిందని పేర్కొన్నారు. ఈ ప్రభావం దేశ జనాభా మీద ప్రతికూల పరిస్థితులు ఏర్పడుతాయని అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి సంరక్షించాలని తెలిపారు. అధ్యాపకులు విద్యార్థులతో మొక్కలు నాటించే కార్యక్రమాన్ని తరచూ చేయాలని సూచించారు. కార్యక్రమంలో అటవీ శాఖ అధికారి కె.సుధాకర్, ఎఫ్‌బిఒ సి.శోభారాణి, ఎబిఒ జి.హరి శంకర్‌రెడ్డి, కళాశాల, అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

పాలిటెక్నిక్ కళాశాలలో మొక్కలు నాటుతున్న అధికారులు

మాట్లాడుతున్న బిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షుడు బందెల గౌతమ్‌కుమార్

పిపిపి విధానంతో రిజర్వేషన్లకు ముప్పు

- బిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షులు బందెల గౌతమ్‌కుమార్

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

పిపిపి విధానంతో ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ రిజర్వేషన్లకు ముప్పు వాటిల్లుతుందని బిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షుడు బందెల గౌతమ్ కుమార్ వెల్లడించారు. బిఎస్‌పి ఆధ్వర్యంలో గురువారం స్థానిక చిత్తూరు బస్టాండ్ సర్కిల్ వద్ద వైద్య పోరాట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీలకు తీరని అన్యాయం చేస్తూ పిపిపి విధానాన్ని ప్రవేశపెట్టిందని పేర్కొన్నారు. బడుగు, బలహీన వర్గాలకు అందాల్సిన ఉచిత వైద్యాన్ని అగ్రకుల పెత్తందారులకు పిపిపి ద్వారా కాలేజీలు పంచిపెట్టే ప్రయత్నం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బహుజనులకు, పేదలకు బహుజన్ సమాజ్ పార్టీ అండగా ఉంటుందని పేర్కొన్నారు. ప్రభుత్వం తీసుకువచ్చిన పిపిపి విధానం రాజ్యాంగం ద్వారా రావాల్సిన రిజర్వేషన్ హక్కులను కోల్పోతారని ఆవేదన వ్యక్తం చేశారు. పేదలకు ఉచితంగా అందాల్సిన వైద్యం, ప్రయివేట్ వ్యక్తులు, సంస్థలకు అప్పగిస్తే వారు ఎలా ఉచితంగా వైద్యం అందజేస్తారని మండిపడ్డారు. రాష్ట్రంలో ప్రయివేటీకరణ చేస్తున్న 10 మెడికల్ కళాశాలలను, మదనపల్లిలో ప్రభుత్వ ఆసుపత్రిని ప్రభుత్వమే నడపాలని డిమాండ్ చేశారు. లేకపోతే ప్రజా కోర్టులో అధికార పార్టీని ఎండగడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో బిఎస్‌పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుర్రప్ప, రాష్ట్ర కార్యదర్శి విజయ్ కుమార్, ప్రభాకర్, చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లాల నాయకులు, అన్ని నియోజకవర్గాల నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

పింఛా ప్రాజెక్టును పరిశీలిస్తున్న సిఐ

పింఛా ప్రాజెక్టు పరిశీలన

ప్రజాశక్తి-సుండుపల్లె

రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో మండలంలోని ముడుంపాడు గ్రామపంచాయతీలో పింఛా ప్రాజెక్ట్ రాయచోటి సిఐ వరప్రసాద్ ప్రాజెక్టు ఎఇ నాగేంద్ర నాయక్ పరిశీలించారు. ప్రాజెక్టులోకి నీరు అధిక శాతం రావడంతో గేట్లను ఎత్తడం జరిగిందని సమీపంలోని గ్రామాల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ముందు జాగ్రత్తగా పరిశీలించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాజెక్టుకు వస్తున్న ఇన్‌ఫ్లో, అవుట్‌ఫ్లో గురించి గురించి తెలుసుకున్నట్లు చెప్పారు. ప్రాజెక్టు దగ్గర ఎటువంటి ప్రమాదకర సంఘటనలు జరగకుండా చూసుకుంటామని తెలిపారు. ప్రాజెక్టు దగ్గరగా 24 గంటల పాటు పోలీసువారి పహారా ఉందని పేర్కొన్నారు. ఎటువంటి ప్రమాద జరకుండా జాగ్రత్త చర్యలుచేపట్టామని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

పిడుగుపాటుతో గేదె మృతి

ప్రజాశక్తి-రామాపురం

మండలంలో గురువారం తెల్లవారు జామున ఉరు ములు మెరు పుల కూడిన వర్షంతో పాటు పిడుగు పాటుకు సుద్దమల్ల పంచా యతీ దిగువ దళిత వాడకు చెందిన పెదవీధి కృష్ణయ్యకు చెందిన గేదె మృతి చెందింది. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లా డుతూ గేదెను రోజూ కట్టేసే ప్రాంతం కట్టేసి ఉండడంతో సమీపంలో పిడుగు పడడంతో శబ్దానికి మృతి చెందిందని తెలిపారు. గేదె నుంచి వచ్చే పాలతోనే జీవనాధారం సాగిస్తున్నామని, రూ.50వేలు విలువ చేసే గేదె మృతి చెందడంతో జీవన భృతి కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

తుడా ఛైర్మన్‌కు ఘన స్వాగతం

ప్రజాశక్తి-సుండుపల్లి

కువైట్‌లో తెలుగు కళాసమితి ఆధ్వర్యంలో శుక్రవారం ప్రముఖ సంగీత దర్శకులు దేవిశ్రీ ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగే సంగీత కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా పా ల్గొ నేందుకు వచ్చిన తిరు పతి తుడా ఛైర్మెన్ డాలర్ దివాకర్‌రెడ్డి ని ఘనంగా స్వాగతించినట్లు ఎన్‌ఆర్‌ఐ టిడిపినాయకులు కంచన రెడ్డిశేఖర్ తెలిపారు. గల్ఫ్, అరబ్ దేశాల జనసేన కన్వీనర్ కంచన శ్రీకాంత్, కో-కన్వీనర్ జగిలి ఓబులేసు, జనసేన ఎగ్జిక్యూటివ్ మెంబెర్ రెడ్డిచర్ల ఆంజనేయులు, కూటమి నాయకులు తెలుగు కళ సమితి కమిటీ అధ్యక్షులతో కువైట్ ఎయిర్ పోర్టులో ఆయనకు స్వాగతం పలికినట్లు తెలిపారు.

ప్రమాదకరంగా విద్యుత్ తీగలు

ప్రజాశక్తి-రామాపురం

గ్రామ సమీపంలో విద్యుత్ తీగలు చేతికందే ఎత్తులో ఉండడంతో ఎప్పుడు ఎలాంటి ప్రమాదం సంభవిస్తుందోనని గ్రామస్తులు భయాందోళన చెందుతున్నారు. మండలంలోని నల్లగుట్టపల్లి పంచాయతీ కర్ణపువాండ్లపల్లిలో విద్యుత్ తీగలు చేతికందే ఎత్తులో ఉండటంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుత వర్షాకాలం ఎలాంటి ప్రమాదం గురించి వినాల్సి వస్తుందోనని భయాందోళన చెందుతున్నారు. పలు మార్లు విద్యుత్ శాఖ అధికారులకు తెలియజేసిన ఫలితం లేదని పేర్కొన్నారు. గ్రామంలో ఎలాంటి గ్రామంలో ఎలాంటి విద్యుత్ సమస్య వచ్చిచి ప్రయివేట్ వ్యక్తుల చేత మరమ్మతులు చేయించుకుంటునమ్మన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకొని విద్యుత్ తీగల ఎత్తు పెంచి ప్రమాదం నుంచి రక్షించాలని కోరుతున్నారు.

విద్యుత్ తీగలను చూపుతున్న స్థానికుడు

నీటి ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి : డిఎస్‌పి

ప్రజాశక్తి-నిమ్మనపల్లె

ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు వరదలు సంభవించి నీటి ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని అటువంటి సంఘటనలపై అధికారులు అప్రమత్తంగా ఉంటూ ప్రజలను అప్రమత్తం చేయాలని మదనపల్లి డిఎస్‌పి మహేంద్ర తెలిపారు. గురువారం నిమ్మనపల్లి పోలీసుస్టేషన్ సందర్శించారు. మదనపల్లి రూరల్ సర్కిల్ సిఐ సత్యనా రాయణ, స్థానిక ఎస్ఐ తిప్పేస్వామితో కలిసి మండలంలోని బహుదా ప్రాజెక్టు, బహుదానది పరివాహక ప్రాంతాలను, అహోబిలనాయని చెరువును పరిశీలించారు. ఈ సందర్భంగా డిఎస్‌పి మాట్లాడుతూ ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో మండలంలోని బహుదా ప్రాజెక్టు, చెరువుల పరిస్థితుల పై పోలీస్ అధికారులతో సమీక్షించడం జరిగిందన్నారు. బహుదా ప్రాజెక్టు, బహుదా నది పరివాహక ప్రాంతాలలో వర్షం కారణంగా నీటి మట్టం వేగంగా పెరుగుతోందన్నారు. ప్రాజెక్టు దాదాపు పూర్తిస్థాయిలో నిండుతున్నాదన్నారు. రానున్న రోజుల్లో కూడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ ఇప్పటికే హెచ్చరికలను జారీ చేసిందనితెలిపారు. ఇప్పటికే అహోబిలనాయుని చెరువు పూర్తిగా నిండిపోయి మోరవపోతున్నాదని వివరించారు. బహుదా నది నీటిమట్టం కూడా గరిష్ఠ స్థాయికి చేరుకుంటున్నాదని తెలిపారు. ఇటువంటి సమయంలో ప్రజలు, సందర్శకులు, విద్యార్థులు ఎవ్వరూ బహుదా ప్రాజెక్టు ప్రాంతాలకు, నదీ పరివాహక ప్రాంతాలకు, చెరువుల దగ్గరకి వెళ్లరాదని సూచించారు. సరదాల కోసం ఈతకు, చేపల వేటకు, ఫోటోలు తీసుకోవడానికి వెళ్లడం పూర్తిగా నిషేధం అని సందర్శకులకు, యువతకు సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలు నీటి పరివాహక ప్రాంతాలకు, ప్రాజెక్టు చెరువులు కుంటలలోకి వెళ్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పాఠశాల సమయాల్లో ఉపాధ్యాయులకు కూడా విద్యార్థులు సమీపంలోని నీటి ప్రాంతాలకు వెళ్లకుండా చూడాలన్నారు. వర్షాకాలంలో విద్యుత్ ప్రమాదాల పైన ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, విద్యుత్ స్తంభాలను ముట్టుకోకూడదని సూచించారు. ఉన్నతాధికారుల ఆదేశాలతో పోలీస్ శాఖ ఇప్పటికే బహుదా ప్రాజెక్టు, బహుదా నది, అహోబిలనాయుని చెరువు వద్ద ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రెవిన్యూ శాఖ, పోలీస్ శాఖ నిరంతరం నిండుతున్న ప్రాజెక్టు, చెరువులు, కుంటలపై పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. అజాగ్రత్తలతో సంభవించే నీటి ప్రమాదాలను నివారించేందుకు ప్రజలందరూ అప్రమత్తంగా ఉంటూ అధికారులకు సహకరించాలన్నారు. ఏదేని అత్యవసర సమయాలలో సహాయం కోసం స్థానిక ఎస్ఐని సంప్రదించి సహాయం పొందవచ్చని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఐ తిప్పేస్వామి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పోలీసు సిబ్బందికి సూచనలు ఇస్తున్న డిఎస్‌పి మహేంద్ర

నియోజకవర్గ అభివృద్ధి 'నల్లారి' కుటుంబంతోనే సాధ్యం

ప్రజాశక్తి-కలికిరి

పీలేరు నియోజకవర్గ అభివృద్ధి నల్లారి కుటుంబంతోనే సాధ్యమని టిడిపి సీనియర్ నాయకులు, ధరణి హోటల్ యజమాని పులి సత్యనారాయణరెడ్డి అన్నారు. నియోజకవర్గంలో ఎన్నో సంవత్సరాల నుంచి డయాలసిస్ కేంద్రం లేక తిరుపతి మదనపల్లి, చిత్తూరు రాయచోటి ఆసుపత్రి కేంద్రాలకు వెళుతున్న డయాలసిస్ బాధితులుకు ఎట్టకేలకే ఎమ్మెల్యే చొరవతో రాష్ట్ర ప్రభుత్వం పీలేరు వంద పడకల ఆసుపత్రికి డయాలసిస్ కేంద్రాన్ని మంజూరు చేయడం ఎమ్మెల్యేతోనే సాధ్యమైందన్నారు. కలకిరి జెఎన్‌టియు, పాలిటెక్నికల్ కళాశాల, అగ్రికల్చర్ కళాశాల, సైనిక్‌స్కూలు, ఐటిబిటి కేంద్రాలు, పారిశ్రామికవాడ, మారుమూల ప్రాంతాలకు రోడ్డు సౌకర్యం కల్పించిన ఘనత ఒక నల్లారి సోదరులకే దక్కుతుందన్నారు. ఇన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేసిన నల్లారి సోదరులకు నియోజకవర్గ ప్రజలు నీరాజనం పలుకుతున్నారని చెప్పారు. కూటమి ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్ అన్ని విధాల అభివృద్ధి సాధిస్తుందని అనడంలో ఎటువంటి సందేహం లేదన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం, పింఛన్లు పెంపు, అన్నా క్యాంటీన్ ఎంతమంది విద్యార్థులు ఉంటే అందరికీ తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, మెగా డిఎస్‌సి ద్వారా నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించారని చెప్పారు. కార్యక్రమంలో అమర్నాథ్‌రెడ్డి, నాగిరెడ్డి సత్యనారాయణరెడ్డి, వేణు గోపాల్‌రెడ్డి, దొరబాబు రెడ్డి, సయ్యద్, మహమ్మద్, అభిషేక్, శ్రీనివాసులు, ముబారక్, రెడ్డి గండబోయినపల్లి, గ్రామ యువత పాల్గొన్నారు.

ఆధార్ అప్‌డేట్ ప్రక్రియను పరిశీలిస్తున్న ఉపాధ్యాయులు

పాఠశాల విద్యార్థులకు ఉచిత ఆధార్ అప్‌డేట్

ప్రజాశక్తి-బి.కొత్తకోట

విద్యార్థులకు ఉచిత ఆధార్ అప్‌డేట్ చేసుకునే అవకాశం కల్పించినట్లు మండల విద్యాశాఖ అధికారులు తెలిపారు. పట్టణంలోని జడ్‌పి బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలో ఆధార్ అప్‌డేట్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిం దన్నారు. విద్యార్థులు వారి తల్లిదం డ్రులు వారి పిల్లలకు సంబంధించిన ఆధార్ వేలిముద్రలు, కళ్ల స్క్రీనింగ్ చేసుకోవ చ్చునన్నారు. విద్యార్థులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తించాలంటే ఆధార్ అప్‌డేట్ తప్పనిసరిగా చేయిం చుకో వాలని చెప్పారు.ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్విని యోగం చేసుకోవాలని సూచించారు.

విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ పోటీలు

ప్రజాశక్తి-బి.కొత్తకోట : మండలంలోని జిల్లా పరిషత్ ఉన్న పాఠశాలలు, కెజిబివి, ఎపిఎంఎస్, ఎపిఎస్ఆర్‌డబ్ల్యూఆర్ఎస్ పాఠశాలల్లో 8 నుంచి 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు రాజ్యాంగ దినోత్సవం ఉత్సవాల్లో భాగంగా వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎంఇఒలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో వ్యాసరచన పోటీలు నిర్వహించి మొదటి మూడు స్థానాల్లో నిలిచిన ఆరుగురికి క్విజ్ నిర్వహించి అందులో ముగ్గురిని మండలస్థాయి ఎంపిక చేసినట్లు తెలిపారు. శనివారం ఉదయం 10 గంటలకు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో జరిగే పోటీలకు ఉపాధ్యాయుల పర్యవేక్షణలో హాజరయ్యేటట్లు చూడా లన్నారు. మండల స్థాయిలో వ్యాసరచన పోటీలలో ప్రతిభ కనబర్చిన ముగ్గురు, ఎన్నికల్లో ప్రతిభ కనబరిచిన ముగ్గురు ఇందులోని ఆరు గురు విద్యార్థులకు క్విజ్ నిర్వహించి ముగ్గురిని నియోజకవర్గ స్థాయికి ఎంపిక చేస్తారని తెలిపారు. 26న నియోజక వర్గస్థాయి పోటీలు జరుగుతాయని ప్రతి మండలం నుంచి ఒక బాలిక ఉండే విధంగా ముగ్గురిని నియోజకవర్గ స్థాయి పోటీలకు పంపబడునని చెప్పారు. ఒక్కొక్క నియోజక వర్గానికి ఒక్కొకరిని చొప్పున 175 మందిని రాష్ట్రస్థాయి విద్యార్థులకు అసెంబ్లీకి పంపుతారని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు విద్యాశాఖ ఆదేశాలను అనుస రించి వ్యాసరచన, ఎన్నికల పోటీలకు ప్రతిభగల విద్యార్థులందరూ పాల్గొనే విధంగా చూడాలని తెలిపారు.

డ్వాక్రా సంఘాలను చెక్కును అందిస్తున్న బ్యాంకు మేనేజర్

డ్వాక్రా సంఘాలకు రూ.కోటి రుణం

ప్రజాశక్తి-చిన్నమండెం

మండలంలో ఆరు డ్వాక్రా సంఘాలకు పాడి గేదెల కోసం కోటి రూపాయలు రుణం మంజూరైనట్లు డిఆర్‌డిఎ పీడీ ఎం.నాగేశ్వర్‌రావు తెలిపారు. గురువారం మండల కేంద్రం సుండు పల్లిలో ఎస్‌బిఐ మేనేజర్ బి.వెంకటయ్య ఆధ్వర్యంలో సంఘంలోని 60 మంది సభ్యులకు చెక్కును అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఈ రుణాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. తీసుకున్న రుణాలను సకా లంలో చెల్లించాలని అన్నారు. పాల ఉత్పత్తులతో అధిక లాభాలు పొందవచ్చని మహిళలు ఆదిశగా పాడి పరిశ్రమను వృద్ధి చేసుకోవాలని సూచించారు. మహిళ సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక ప్రోత్సాహాలను అందిస్తోందని చెప్పారు. కార్యక్రమంలో లక్ష్మీ ప్రసాద్‌రెడ్డి, ఎపిఎం రెడ్డమ్మ, నాగరాజు, రెడ్డన్న, అంజలి, వెంకటలక్ష్మి, సుధామణి విఒఎలు, డ్వాక్రా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

శుద్ధి చేసిన తాగునీరు అందించేందుకు చర్యలు

ప్రజాశక్తి-కలకడ

మండల ప్రజలకు పరిశుభ్రమైన తాగునీరు అందించడానికి చర్యలు చేపడుతున్నట్లు ఎంపిడిఒ భానుప్రసాద్ తెలిపారు. ప్రజలకు సురక్షితమైన మంచినీరు అందించాలనే ఉద్దేశంతో నీటి ట్యాంకులను శుభ్రం చేయించి క్లోరినేషన్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. మండలంలోని కలకడ, బాలయ్యగారిపల్లి, కోన, గుడిబండ, కదిరాయచెరువు దేవులపల్లి ఏనుగొండపాలెం ముడియంవారిపల్లి, కదిరాయచెరువు తదితర గ్రామ పంచాయతీలో ఉన్న నీటి ట్యాంకులను శుభ్రం చేయించి బ్లీచింగ్ క్లోరినేషన్ చేయించినట్లు తెలిపారు. దీని ద్వారా నీటి ట్యాంకులు శుభ్ర పడి ప్రజలకు ఎలాంటి రోగాలు రాకుండా కాపాడుకు నేందుకు ఎంతో దోహదపడతాయని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచులు, కార్యదర్శులు పాల్గొన్నట్లు తెలిపారు.

తాగునీటిని క్లోరినేషన్ చేస్తున్న పంచాయతీ సిబ్బంది

ఎస్‌జిఎఫ్ క్రీడల్లో జిల్లా స్థాయికి విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి - వేంపల్లె

పులివెందుల నియోజకవర్గస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడల్లో జిల్లాస్థాయికి వేంపల్లె బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శివమునెమ్మ తెలిపారు. మంగళవారం పులివెందులలో జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నియోజకవర్గం క్రీడా పోటీల్లో తమ విద్యార్థులు జిల్లాస్థాయికి వివిధ విభాగాల్లో ఎంపికయ్యారని పేర్కొన్నారు. అండర్-14 కబడ్డీ విభాగంలో గుణశేఖర్, అండర్-17 కబడ్డీ విభాగంలో గంగా మధుసూదన్ రెడ్డి జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. అండర్-14 బ్యాట్మెంటన్ (షటిల్) విభాగంలో వంశి జిల్లాస్థాయికి ఎంపికయ్యారు. అండర్-17 యోగా విభాగంలో భాస్కర్‌కుమార్, ధీరజ్‌కుమార్ జిల్లాస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరందరూ త్వరలో జరగబోయే జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొన్నారని చెప్పారు. జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులతోపాటు ఫిజికల్ డైరెక్టర్ నిశాల్, ప్రమీలకుమారి, ఉపాధ్యాయులు అభినం దించారు.

స్వచ్ఛమైన పాలను విక్రయించాలి

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

ప్రజలకు స్వచ్ఛమైన పాలు అందివ్వాలని మున్సిపల్ కమిషనర్ డి.రాముడు సూచించారు. పట్టణంలో గురువారం మారుతి హాల్ రోడ్డులోని పాల విక్రయ కేంద్రాలను ఆయన తనిఖీ చేశారు. ప్రజలకు స్వచ్ఛమైన కల్తీ లేని పాలను విక్ర యించాలని సూచించారు. ప్రభుత్వం నిషేధించిన సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లను వాడరాదన్నారు. క్యారియర్, వాటర్ బాటిల్ తెచ్చుకోవాలని వినియోగదారులకు సూచించాలని తెలి పారు. సచివాలయ శానిటరీ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బివి.రమణ

జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-బి.కొత్తకోట

ఈనెల 26వ తేదీన జిల్లా కేంద్రం రాయచోటిలో జరుగనున్న ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్షులు బివి రమణ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా గురువారం ఆయన బి.కొత్తకోట మున్సిపల్ కార్మికులతో మహాసభల గురించి చర్చించి,కార్మికులను మహాసభలకు ఆహ్వానించారు. ప్రతి కార్మికుడు తప్పకుండా మహాసభలకు తరలి రావాలని తద్వారా మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ మహాసభలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర నాయకులు సామ్రాజమ్మ హాజరవుతున్నారని తెలిపారు. సిఐటియు ఆధ్వర్యంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా మహాసభలను జరుపుతున్నారని, కార్మికులందరూ కూడా తప్పక హాజరుకావాలని పిలుపునిచ్చారు. అనంతరం ఇంజినీరింగ్ సెక్షన్ గౌరవ అధ్యక్షులు శంకరయ్య మాట్లాడుతూ కార్మికులందరూ ఐక్యంగా ఉండి మహాసభలను విజయవంతం చేసిన తర్వాత కార్మికుల సమస్యలపై నూతన కమిటీతో చర్చించుదామని పేర్కొన్నారు. కార్మికులకు 12 పిఆర్‌సి అమలు చేసి రూ.36వేలు వేతనాలు చెల్లించాల్సి ఉండగా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తోందన్నారు. తక్షణమే 12 పిఆర్‌సిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో శివకుమార్ మదనపల్లి కన్వీనర్, రామకృష్ణ, వెంకటేశు, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డితో బూత్ కమిటీ సభ్యులు

మండల బూత్ కమిటీ అధ్యక్షుల నియామకం

ప్రజాశక్తి-బి.కొత్తకోట

తంబళ్లపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో మండలాల వారీగా బూత్ కమిటీ అధ్యక్షులను ఎంపిక చేసినట్లు గురువారం నియోజవర్గం బూత్ కమిటీ అధ్యక్షుడు నేరెళ్ల రెడ్డిహరి పేర్కొన్నారు.ఈ సందర్భంగా రెడ్డిహరి మాట్లాడుతూ వైసిపి బలోపేతమే లక్ష్యంగా ఈ నియామకాలు చేసినట్లు తెలిపారు. బి.కొత్తకోట రూరల్ ఏ.సతీష్, నగర పంచాయతీ ఇంతియాజ్ అహ్మద్, కురబలకోట శ్రీనివాసులు, తంబళ్లపల్లి డి.నరేంద్ర రెడ్డి, పిటిఎం కే.మంజునాథ్ రెడ్డి, పెద్దమండ్యం కే.సందీప్‌కుమార్‌ను ఎంపిక చేసినట్లు తెలిపారు. బూత్ కమిటీ మండల నూతన అధ్యక్షులుగా ఎన్నికైన వీరు ఎమ్మెల్యేని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే వారికి పలు సూచనలు ,సలహాలు అందజేశారు. క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలని, కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిం చాలన్నారు. పార్టీని ప్రజలకు మరింత చేరువ చేయాలని త్వరలో జరగబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపుకు శక్తివంచన లేకుండా కృషి చేయాలని సూచించారు.నూతన అధ్యక్షు లుగా ఎంపికైన వారికి శుభాకాంక్షలు తెలిపారు.

డయాలసిస్ సెంటర్ ఏర్పాటు హర్షణీయం

ప్రజాశక్తి-కలికిరి

ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ప్రత్యేక చొరవతో పీలేరు ప్రభుత్వాసుపత్రిలో డయాలసిస్ సెంటర్ ఏర్పాటుకు ప్రభుత్వం అనుమతి ఇవ్వడం హర్షించదగ్గ విషయమని టిడిపి నాయకుడు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ శ్రీనివాస్‌వర్మ అన్నారు. కిడ్నీ వ్యాధిగ్రస్తులు డయాలసిస్ కోసం దూరప్రాం తాలకు వెళ్లి తీవ్ర ఇబ్బందులు పడుతున్న క్రమంలో ఇటీవల ఎమ్మెల్యే అసెంబ్లీలో డయాలసిస్ చేసుకుంటున్న వారి పరిస్థితిని వివరించి పీలేరులో డయాలసిస్ సెంటర్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారని చెప్పారు. స్పందించిన వైద్యఆరోగ్య శాఖామంత్రి సత్యకుమార్ రాష్ట్రంలో ఏడు డయాలసిస్ సెంటర్లు ఏర్పాటు చేసేందుకు అనుమతినిచ్చారని తెలిపారు. వీటిలో పీలేరులో రూ.75లక్షల వ్యయంతో ఒక సెంటర్ ఏర్పాటు కానుందని, ఇక్కడ రోజుకు మూడు సెషన్లలో రోజుకు 15 మంది కిడ్నీ వ్యాధులున్న వారు రక్తశుద్ధి చేసుకునేందుకు అవకాశం కల్పించనున్నారని తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రాంత ఎమ్మెల్యేకిషోర్‌కుమార్‌రెడ్డికి అభినందలు తెలియజేస్తున్నారని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.


ఎమ్మెల్యే కిషోర్‌కుమార్‌రెడ్డితో శ్రీనివాస్‌వర్మ

క్రైం కార్నర్

పంచాయతీ ఆటో బ్యాటరీ చోరీ

ప్రజాశక్తి- పుల్లంపేట : పుల్లంపేట పంచాయతీ చెత్తా ఆటో బ్యాటరీ గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేసినట్లు పుల్లంపేట సర్పంచి ఆకేపాటి శ్రీనివాసులరెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. గ్రామపంచాయతీ లోని ప్రతి ఇంటి నుంచి చెత్తను సేకరించి తరలించుటకు గానూ ప్రభుత్వం గతంలో డీజిల్ ఆటోను మంజూరు చేయడం జరిగినదని దాని ద్వారా గ్రామ పం చాయతీ వారు ప్రతిరోజూ చెత్తను సేకరించి తరలిస్తున్నారని తెలిపారు.చెత్తను సేకరించి తరలించిన తరువాత డీజిల్ ఆటోను గ్రామ సచివాలయం ముందు భాగంలో రోడ్డుపైన పార్కు చేయగా డ్రైవర్ వచ్చి బండిని స్టార్ట్ చేయగా బండి స్టార్ట్ కాలేదు. బ్యాటరీని పరిశీలించుటకు దానిపైన ఉన్న కవర్‌ను తొలగించి చూడగా అక్కడ బ్యాటరీ లేదన్నారు. ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు డీజిల్ ఆటో బ్యాటరీని దొంగలిం చారని తెలిపారు. నిందితులను గుర్తించి బ్యాటరీని స్వాధీనం చేసుకోవాలని పోలీసులకు సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి కె.ముత్తయ్య ఫిర్యాదు చేశారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్ : మండలంలోని సిటియం రైల్వేస్టేషన్‌లో గురువారం గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందాడు. రైల్వే స్టేషన్ అధికారులు గుర్తించి కదిరి రైల్వే పోలీసులకు సమాచారం అందించారు. రైల్వే హెడ్ కానిస్టేబుల్‌బాషా సంఘటనా స్థలానికి చేరు కుని మృతదేహాన్ని పరిశీలించారు. మృతదేహం వద్ద ఆచూకి తెలిపే ఎలాంటి ఆధారాలు లభించక పోవడంతో మృతదేహాన్ని ప్రభుత్వ ఆస్పత్రి మార్చురీకి తరలించారు. మృతుడికి సంబంధించిన కుటుంబ సభ్యులు, బంధువులు ఎవరైనా ఉంటే తమను సంప్రదిస్తే మృతదేహాన్ని అప్పగిస్తామన్నారు.

భర్త చేతిలో భార్య హతం

ప్రజాశక్తి- పీలేరు: తాళి కట్టిన వాడే కాలయముడయ్యాడు. భార్యపై అనుమానాన్ని పెంచుకుంటూ ఆమెను కడతేర్చిన సంఘటన గురువారం కెవిపల్లి మండలంలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాలు.. కెవిపల్లె మండలం, మారెళ్ల కొండకిందపల్లె దళితవాడకుచెందిన ఊటుపల్లి రమణకు ఇరవై ఏళ్ల వీరబల్లికి చెందిన యశోదమ్మ (45)తో వివాహమైంది. వీరికి హేమంత్, భవ్య ఇద్దరు సంతానం. బతుకుతెరువు కోసం యశోదమ్మ కువైట్ వెళ్ళింది. ఇటీవలే స్వదేశం తిరిగి వచ్చిన భార్యపై భర్త అనుమానాలు పెంచుకున్నాడు. గురువారం తన భార్యను హత్య చేసి కెవిపల్లె పోలీసు స్టేషన్లో లొంగిపోయాడు. ఎస్ఐ చిన్న రెడ్డెప్ప కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ఆర్.ఓ.సి.నెం. 1146/A1/2011 తేది: 23.10.2025

మదనపల్లె పురపాలక సంఘము

3వ టెండర్ కమ్ అక్షన్ నోటీసు

మదనపల్లె పురపాలక సంఘమునకు చెందిన వివిధ షాపింగ్ కాంప్లెక్స్ నందు క్రింద తెలిపిన ఖాళీగా వున్న షాపు రూములను G.O.MS.No.68 (MA&UD) ది:31.05.2024, నందలి ఆదేశములు ప్రకారము నెలసరి అద్దెపై లీజుకు ఇచ్చుటకు : 30-10-2025 తేదిన TENDER CUM AUCTION కార్యక్రమములో భాగంగా నిర్వహించబడును. కావున సదరు TENDER CUM AUCTION నందు పాల్గొనదలచిన వారు ది: 29 -10-2025 లో గ టెండరు రుసుము రూ. 100/-లను మున్సిపల్ ఖజానాలో చెల్లించి, మదనపల్లె పురపాలక సంఘం చే జారీ చేయబడిన టెండరు షెడ్యూలును ది: 30.10.2025 వ తేది ఉదయం 11:00 గం॥లు లోగా దాఖలు చేయవలెను. టెండరు దాఖలు పరచిన తదుపరి, 'టెండరు దారుల సమక్షంలో టెండర్లు తెరచి అదే రోజు బహిరంగ వేలము నిర్వహించబడును. ఒకటికన్న ఎక్కువ షాపు రూములు కావలసిన వారు ఒక్కొక్క షాపుకు ఒక్కొక్కటి విడివిడిగా టెండరు దాఖలు చేయవలెను.

వ.సం.	ఏరియా/ కాంప్లెక్స్	ఖాళీగా ఉన్న షాపురూముల నెంబర్లు							
		జనరల్		షెడ్యూల్ కులలు		షెడ్యూల్ తెగలు		వికలాంగులు	
		దిగువషాపు రూములు	మొదటి అంతస్తు షాపు రూములు	దిగువ షాపు రూములు	మొదటి అంతస్తు షాపురూములు	దిగువ షాపు రూములు	మొదటి అంతస్తు షాపురూములు	దిగువ షాపు రూములు	మొదటి అంతస్తు షాపురూములు
1	జే.కే.వీధి	-	27, 27ఎ, 28ఎ, 29, 29ఎ, 30,34,35,39	-	33, 33ఎ	-	-	-	-
2	ముగ్గురాళ్ళ వంక	30,31,32	34,37,38,44, 45,51,53, 61,63,64	-	-	-	-	-	-
3	చిత్తూరు బస్టాండు	10,11,15, 17, టాయిలెట్ రూమ్	18,19,20, 24,26,28, 29,30	16	22, 27	08	-	9	33
4	బెంగుళూరు బస్టాండు	-	35ఎ, 36ఎ, 38ఎ	-	40	-	-	-	-
5	కో-ఆఫ్ కాలనీ	5,6,8,10	-	11	-	9	-	-	-
6	సుభాష్ రోడ్డు	1							
7	కొత్తగా నిర్మించిన చిత్తూరు బస్టాండు	3							
8	ఆంధ్రకేసరి విపణికల్ప	08 (హోటల్)							

షరతులు:
1. దిగువ షాపు రూములు సాల్వెన్సి రూ॥100000/-లు మరియు రూ॥50000/-లకు ధరావత్తును, కమీషనరు వారి పేరు పై డిమాండు డ్రాఫ్టును (చెక్కులు తీసుకోబడవు) సమర్పించవలెను.
2. మొదటి అంతస్తు షాపు రూములు సాల్వెన్ని రూ॥ 50000/-లు మరియు రూ॥ 25000/- లకు ధరావత్తును, కమీషనరు వారి పేరు పై డిమాండు డ్రాఫ్టును (చెక్కులు తీసుకోబడువు) సమర్పించవలెను.
3. ఆంధ్రకేసరి విపణి కల్ప కాంప్లెక్స్‌లోని 08 (హెూటల్)కు సాల్వెన్ని రూ॥ 10,00,000/-లు మరియు రూ॥5,00,000/- లకు ధరావత్తును, కమీషనరు వారి పేరు పై డిమాండు డ్రాఫ్టును (చెక్కులు తీసుకోబడువు) సమర్పించవలెను.
4. టెండరు ఫారము పై నెలసరి అద్దెను స్పష్టముగా అంకెలు లోను మరియు అక్షరములోను తప్పనిసరిగా వ్రాయవలెను.
5. నెలసరి అద్దెపై ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు 18% శాతం GST అధనముగా చెల్లించవలసియుండును.
ఇతర వివరములు, షరతులు కార్యాలయ పనివేళయందు A1 వారిని సంప్రదించవచ్చును.

కమిషనరు
మదనపల్లె పురపాలక సంఘము

IN THE COURT OF THE HON'BLE II[ND] ADDL. JUNIOR CIVIL JUDGE KADAPA
O.S. NO.: 47/2024
BETWEEN
Potladurthi Suresh Age 42 year S/o P. Eswaraiah D.NO: 37/577/2 Nehru Nagar, Near Apsara Theatre Kadapa (city & Dist.) A.P.
....Plaintiff / Petitioner
Konda kavali Bhanu Kiran: Age 42 years S/o K. Subba Raghavulu R/o D.NO: 3/5 CTM Road, Angallu (village) & (Mandalam) Annamayya (Dist.) A.P
....Respondant /Defendant
PUBLIC NOTICE

పైన తెలిపిన ఓఎస్ నం.47/2024 లో వాదిగా ఉన్న మా కక్షిదారులు సదరు కేసులో ప్రతివాదిగా ఉన్న ఓఎస్.నం.47/2024 దావాలో కోర్టు ద్వారా నోటీసులు పంపినప్పటికీ మీరు నోటీసులు తీసుకోకుండా తప్పించుకుని తిరుగుతున్నందువలన కోర్టు ఆదేశాల మేరకు పబ్లిక్ నోటీసు ఇస్తున్నాము.

సదరు కేసు 26/11/2025 వ తేదిన మీ సమాధానం కోసం వాయిదా ఉన్నది. అదే రోజు మీరు హాజరై లేదా మీకు సంబంధించిన వకీలు గాని హాజరై ఆక్షేపనులు ఉన్నయెడల తెలుపవలసినది. లేనిచో మీ పరోక్షములో కేసు తీర్మానించబడునని కోర్టు ఆదేశాల మేరకు పబ్లిక్ నోటీసు పత్రిక ముఖంగా ఇవ్వడం అయినది.

ఇట్లు
వాది తరుపు న్యాయవాది
M. Narasimhulu, MA, MEd. ML,
Advocate, kadapa.
Cell No: 8074870715